# చీకటి చిమ్మే దీపం

జి. నరసింహమూర్తి

ఇప్పటినుంచి కాదు. అప్పుడే ఆ లా నెలల నుంచి ఆ పై అంతస్తులో వో స్ప్రింగ్ ఛైర్ రాత్రయ్యేసరికి వూగుతోంది.

ఆ ఛైరేకాదు. అందులో కూర్చునే ప్రభాకర్‌కూడా దాంతోపాటే ఊగుతున్నాడు.

ఛైర్ ఆగింది.

గ్లాసులోకి మరోకాస్త ఫారన్ లిక్కరు వలికింది

దాన్నలాగే నాలుగు గుక్కల్లోనే మింగేశాడ. కాని ఆ లిక్కర్ మాత్రం ఎంతకి అతన్ని మింగలేకపోతుంది.

గట్టిగా ఊపిరి పీల్చాడు. మళ్లీ అక్కడికే చూసాడు. అవి చూడకూడ దనుకునే చోటులోకే వెళ్లి పడుతున్నాయి. ఆ లైటు స్తంభం కింద కూర్చున్న అబ్బాయి మీదే పడుతున్నాయి.

ఆ గదిలో ప్రభాకర్ కూర్చోడంతప్పుడు. లాన్ ప్రహరీ పక్కనుంచే వెళ్లిపోతున్న రోడ్డుకి అవతలవేపునున్న ఎలక్ట్రిక్ లైటు స్తంభం అతని కళ్లల్లోంచి తప్పుకోదు. అది తప్పుకోకపోయినా అదేమీ పట్టించుకోకపోయునుగాని దానికింద ఎవరో కుర్రాడు వచ్చి కూర్చుంటాడు బాల యోగిలా. చలి కనని కొరుక్కు తింటున్నా ఆ పుస్తకాన్ని తింటూనే కూర్చుంటాడు.

అదీ అతని బాధ!—

వదు — అలా చూడకూడదు. చూడవవసరంలేదని లెక్కలేనన్నిసార్లు అనుకొని ఉంటాడు. కాని సాధ్యం కాలేదు.

కిటికి తలుపులు మూసుకున్నా మనో నేత్రం మూసుకోలేదు. శరీరాన్ని దూరంగా ఉంచుకోవాలన్నా హృదయాన్ని బంధించ లేదు.

రోడ్డు. రోడ్డుమీద లైటు స్తంభం, రోడ్డు దిగితే గుడిసెలు. పెరిగే చెత్తగుట్టల్లాంటి గుడిసెలు!— ఇవతల ప్రభాకర్ అంతస్తుల మేడ.

అంతస్థులమేడ ప్రభాకర్ పెంచుకున్న అంతస్థుకి నమూనా కనిపించే ఆగుడిసెల్లు గడచిన రోజుల్ని గుర్తుచేసే .నరకాలు!

*   *   *

తండ్రి తన కొడుక్కి తనలాంటి కష్టాలు రాకూడదని కడుపు మాడ్చుకుని చదివించాడు తల్లి కూలి పనులు చేసింది. అటు తల్లీ— ఇటు తండ్రీ కొడుకు అభివృద్ధికోసం పాటుబడ్డారు.

ఒకటీ, రెండూ, మూడూ, నాలుగూ..

ఇలాగే చదువుల మెట్లెక్కుతూ ముందుకు పోయాడు ప్రభాకర్.

కడుపుకి చాలీచాలని ఆ యింట్లో కిరసనాయిలు దీపం కూడా పత్తులుపడేది. కాలే కడుపులో కష్టాల్ని జీర్ణించుకున్నాడు. అలసిపోయే శరీరంలో ఉత్సాహం పెంచుకున్నాడు. దీక్షతో చదువులో ముందుకు నడిచాడు.

చదువుతో పట్టుదల క్రమేపీ పెరిగిపోయింది. ఆ పట్టుదలే పోటీగుణంలేపింది. ఎదుటివాడికి ఎక్కువ మార్కులొస్తే సహించలేడు. ఎదుటి వాడిని మాష్టారు మెచ్చుకుంటే ఒళ్లు రగిలిపోయినట్లుండేది. మెప్పులూ మార్కులూ తనకే కావాలి. నలుగురూ తనని చూసి ఈర్ష్యపడేటంతటి వాడవ్వాలి.

ఇదే కోరిక ప్రభాకర్‌లో కోరలు పెంచు కుంది.

కాని పేదరికం వాటిని విరచడానికి ప్రయత్నిస్తుంది.

ఎముకలు విరిగేటట్టు పనిచేసే తండ్రి!

శ్రమకే బానిసైపోయిన తల్లి!

బాధలు!—బరువులు!

లేములు! రోగాలు!

ఇవన్నీ గాలీ నీరూ, తిండీ బట్టాకంటే పుష్కళంగా ఈ లోకంలో మానవునికి లభించే వరాలుగా దేవుడు సృష్టించినట్టున్నాడు. వీటితో యుద్ధం చేయడానికే పేదవాడికి తీరక దొరక్కపోతుంటే నన్ను పూజించడంలేదంటూ దేవుడు మనుష్యుల్ని నిరసిస్తూ శపిస్తూంటే ఇంకేదేవుడికి మొరపెట్టుకోవాలి!

సుఖాల్లో, భోగాల్లో ఒళ్లు మరచి మత్తులో తేలిపోయే భోగలాలసులకు దైవ చింతన అవసరం కనబడుతుందా మరి!

ఇవన్నీ చూస్తూంటే ఎదుగుతున్న ప్రభాకర్‌లో నిద్రలేచే ఆలోచనలు — అగ్నికెరటాలు—చైతన్యస్రవంతులు —

ఉన్నవాళ్ళంతా ద్రోహులు. పదిమందిని తోసుకుని ముందుకెళ్ళి ఒకస్థానం సంపాదించి పెట్టుకుంటారు. తర్వాత దగ్గరకెవ్వర్నీ రానివ్వకుండా ఆ స్థానాన్ని కాపాడుకుంటారు.

వీళ్లని జయించాలి. జయించాలంటే పెద్దవాడవ్వాలి. చదవాలి. పెద్దఉద్యోగం సంపాదించాలి. అంతకంటే ఎక్కువడబ్బు సంపాదించాలి. తనలాటి పేదపిల్లల్ని ఆదుకోవాలి. చిన్నచూపు చూడబడుతున్న తనలాటి పేదల్ని అర్థంచేసుకోవాలి. ప్రేమించాలి.

చదువుకోవాలనే కోరికలోన భగ భగ మండుతున్నా ఎంతపోసినా తడిఅందని కిరసనాయిలుదీపం అలసి, ఆయాసంతో ఆ వేళకి కళ్ళుమూసుకొనేది. తక్షణం ప్రపంచంలో ఉన్న చీకటంతా పొంగుకొచ్చేది ఆ పూరింట్లోకి.

ప్రభాకర్ వెళ్లి ఎలక్ట్రిక్‌లైటుస్తంభం కింద చదువుతూ కూర్చుంటాడు. రాత్రి ఏ ఒంటిగంటవరకో చదువుతాడు.

ఈ గతులన్నీదాటి చదువులో ముందు కెళ్లాడు ప్రభాకర్. సముద్రంలాటి చదువును మరింతశక్తితో ఈదడం ప్రారంభించాడు. అవతలవేపుకి చేరేసరికి ఇంజనీరింగుపట్టా చేతికొచ్చింది.

మట్టిలో మాణిక్యం అన్నారు.

పట్టుదలగల మనిషిన్నారు.

కార్యదీక్షా పరాయణుడన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన స్కాలర్‌షిప్ ప్రభావం అన్నారు.

మనసుందికనుక మార్గం వెదుక్కున్నాడన్నారు.

లైటుస్తంభంకింద చదువుకునే సామాన్యుడు ఇంజనీరింగుపాసయి కేంద్ర ప్రభుత్వ సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో ఉద్యోగయ్యాడు.

ప్రభాకర్ మూడోసంవత్సరం ఇంజనీరింగ్ పరీక్షల్లో ఉండగా తల్లిపోయినట్టు టెలిగ్రాం వచ్చింది అదిచూసి తొణక లేదు తనకు చదువుముఖ్యం పరీక్షలు రాయాలి. పాసవ్వాలి. కాని చనిపోయిన వారితో చనిపోలేదు. తనది రాలిగుండె.

చుట్టూ బాధలు. ఆర్థిక సమస్యలు. ఆదుకునేవాళ్ళులేరు. వాళ్ళను ఉద్ధరించే వాళ్ళులేరు. ప్రభుత్వాలు పేదలకోసమే నంటూ వస్తాయి. తర్వాత పదవులకోసం ముఠాబలంకోసం తన్నుకులాడి, దెబ్బలాడి, చీలిపోయి తమస్వలాభాలు తీర్చుకుంటాయి సహించలేక ప్రజలు ఎదుర్కొంటారు. ప్రభుత్వం పడిపోతుంది.కొత్తది వస్తూంది. కాని పేదవాడి సమస్యలుమాత్రం పెరుగుతూనే ఉంటాయి.

చుట్టూ లంచాలు! కల్తీలు, నిరుద్యోగులు, నివాసప్రదేశాలు మురికిగుంటల మయం. దోమలూ, రోగాలూ ఆకలి చావులూ-పైకి రావాలనుకునే లక్షలాది యువకులు నిస్పృహా నిరాశల్లో కొట్టులాటలు!

వీటినన్నిటినీ ఎదుర్కోవాలనుకున్నాడు ప్రభాకర్. కాలేజీ మీటింగుల్లో పదునైన భావాల్ని వ్యక్తం చేసాడు. తన ఆశయాల్ని నెరవేర్చుకుంటానని సవాలు చేసాడు. దేశంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపుతానన్నాడు తనో ఆదర్శజీవిగా బతకడానికి రేయింబవళ్ళు కృషి చేసి పైకి వచ్చాడు.

కాని పైకొచ్చిన తర్వాత కింద జరుగుతున్నది చూసే సమయంగాని, ఓర్పుగాని లేకుండా పోయాయి.

ఈ హోదా, అధికారం, అంతస్థూ పెంచుకోడానికి మరో యజ్ఞం ప్రారంభించాడు.

గతం గుర్తు తెచ్చుకోవడం కన్నా భవిష్యత్తు కోసం ముందుకు దూసుకు పోవడం కోసం శ్రమపడుతున్నాడు.

ఒక్కనెలలో ఆఫీసు రూపాన్నే మార్చేశాడు. కింద ఉద్యోగుల్ని సాధించైనా అనుకున్న పని గంటల్లో, నిముషాల్లో చేయించాడు. తానూ చేసాడు. కొత్త ఇంజనీరయినా పాత ఇంజనీర్లను తోసుకు ముందు కెళ్లాడు.



'పేంథర్' [ కొండచిలువ ] ఇది ప్రభాకర్‌కి కొందరు పెట్టిన మారుపేరు. అప్పట్నుంచీ ప్రభాకర్ పేంథరయ్యాడు. పేంథర్ ప్రభాకర్‌గా అందర్ని హడలగొట్టడం కూడా నేర్చుకున్నాడు. అతన్ని చూస్తేనే క్రింద ఉద్యోగులకు భయంగా ఉండేది.

చాకచక్యం గలవాడు కనుక ప్రమోషన్ పెందలాడే సంపాదించేశాడు. దాంతోపాటు ట్రాన్స్‌ఫర్ కూడా వచ్చింది. అక్కడకెళ్ళి ఆఫీసు డ్యూటీలో జాయిన్ కాకపోతే మరో సీనియర్ని ఎప్పాయింట్ చెయ్యడానికి చూస్తున్నారు. అదేసమయంలో తండ్రి పోయినట్టు టెలిగ్రాం వచ్చింది. ఆ వార్తకి అతని హృదయం కరగలేదు—విరగలేదు.

చచ్చిపోయిన తండ్రి రాడు. కాని రాబోతున్న హోదా చేయిదాటితే సోపానం ఎక్కలేను. ఇదే అతని బాధ.

ఎదురు చూస్తున్న హోదా కళ్ళముందు అందంగా కదిలింది. మనిషికి కావలసిందీ రోజుల్లో ఏమిటి?— హోదా— అంతస్తు— ధనం— అంతే లోలోన ఎండినవప్పు మెదిలింది ఇక తనకా పాత జ్ఞాపకాలు అనవసరం, వాటిని త్రుంచి దూరంగా విసిరేశాడు, తిన్నగా ట్రాన్స్‌ఫర్ వచ్చినచోటికి వెళ్ళిపోయాడు.

తనచుట్టూ కొత్త లోకాన్ని సృష్టించుకున్నాడు. కార్లూ, పార్టీలూ, క్లబ్బులూ, పెద్దపెద్ద ఆఫీసర్లూ పెరిగిపోతున్నారు. తక్కువవాళ్ళతో కలిసిపుంటే తనని కూడా ఆజాతిలో పురుగే అంటారేమోనన్న సంకోచం. పేదరికమంటే అసహ్యం.

దీనిని జయింపడానికి చేయవలసినవన్నీ చేసాడు ప్రభాకర్. పనికట్టుకు ప్రేమించాడు వో కర్నల్ కూతుర్ని. సాధించాడు. అలాగే పెళ్ళాడాడు. అనుకోవాలేగాని జరిగిందాకా వదలడు;

పెద్ద పెద్ద కంట్రాక్టుల్లో తక్కినవాళ్ళతో లాలూచీ అయి నాలుగు లక్షలు కొట్టాడు. తన మామగారైన కర్నల్ పేరుమీద కారు కొన్నాడు. భార్య పేరమీద వో మేడ కొన్నాడు.

తానోమేడ సంపాదించాడు గాని తాను కట్టించినవి కూలిపోయినందుకు విచారించలేదు. తన తోవ పొడుగునా తివాసీలు పరచుకున్నాడుగాని తాను వేయించిన రోడ్ల మీద అప్పుడే లరగజం గోతులు పడినందుకు బాధపడలేదు,

ఏది ఎలా ధ్వంసమయిపోయినా తన గతం మాత్రం గుర్తుకు రాకూడదు. తన గత చరిత్ర కదిపేశక్తి వేటికీ ఉండకూడదు. తను వెలిగించుకున్న దీపాలు తనకే కావాలి! తను కట్టుకున్న అంతస్తుల్ని భద్రపరచుకోవాలి. తను సాధించిన హోదాలు తనకు

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు.17.

WANTED
మా రాబోవు సాంఘిక చిత్రములో నటించుటకు నూతన నటులు 25–30సం.లోపు) నటీమణులు(18–20 సం.లోపు)కావలెను. మా అడ్రసు వ్రాయబడిన పోస్టల్ కవరుతో జతపరచి— దరఖాస్తులను పంపుకోవలెను.
Director
M/s Sri Suryanarayana Films,
2–13–1/8 Hanuman temple,
Trimulgherry Road,
Secunderabad–500015. (A.P.)

WHEN NATURE FAILS
New Super Height (For Super Heightness) మరింతఎత్తు,పొడుగు కాగలరు 2అంగుళం నుండి 8అం వరకు పూర్తి
మీరుగాపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడ పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. I Phail (20 T A B S.) Rs 7.50 advance By M.O 3 Phails(60Tabs) Rs. 15/- money order by advance
M/S. VICTORIA COMMERCIAL COY.
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
Correspond in English (AMW/2/78)

74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన
నారసింహలేహ్యం
రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.
పి. శి. ఏ. అండ్ కో.,
పెదదేపి 523273 [ప్రకాశం జిల్లా]
క్యాటలాగు ఉచితము కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.

## చీకటిచివెన్నె దీపం

మరింత హోదాతెచ్చిపెట్టాలి. దాని కంత రాయంగా ఏమొచ్చినా దానిని తొలగించె య్యాలి అంతే-

*　　*　　*

ప్రభాకర్ ఇన్నినెలలుగా ఎందుకో ఓర్చుకుంటున్నాడు. కాని ఇంక ఒర్చుకునేదిలేదు— దీనికి పరిష్కారమార్గం కూడా చాలా సులువు.

ఒకటీ—రెండగా—మూడు—

అప్పుడే మూడ్రోజులు గడిచాయి.

ఎవర్నో ఒకర్ని తీసెయ్యాలి.

ఒకటి కుర్రోడు రెండు దీపం.

చీకటిపడింది. యధారీతిగా ఆ ఎలక్ట్రిక్ స్తంభంకింద కూర్చుని చదువుకునేకుర్రోడు వచ్చాడు. ఆ రోజుల్లో తానూఅంతే. అలాగే స్తంభందగ్గరకి వచ్చేవాడు. ఆ రోజులు కళ్ళముందు కనబడుతుంటే భరించలేకపోతుంది తనమనస్సు. ఇప్పటివరకూ అవన్నీ తనను వేటాడాయి. ఇక తాను వాటిని వేటాడాలి. అంతే—

ఆఖరిరోజు. సమస్యను సమాధిచేసే రోజు. తుపాకితీసాడు. అది జంతువుల్ని వేటాడేది. 'ఆత్మల్ని, మానవత్వ విలువల్ని కూడా వేటాడగలిగే బలం సంపాదించింది నేడు.

అందులో ఒకేఒక్కగుండు లోడ్‌చేసాడు. ఒక్కటిచాలు తాను చెయ్యాలనుకున్నపనికి. ఎన్నడూ గురితప్పలేదు.

రాత్రి పదయింది చలిలోకూడా దీక్షగా చదువుతున్నాడు ఆ స్తంభంకింద కుర్రోడు.

ఆనాడు తానూ అంతే-అలాగే చదివి చదివి రాత్రి ఎప్పటికో తన పూరింటికెళ్ళి చిరిగిన గొంగళ్లో వణుకుతూ పడుకునేవాడు.

ఛీ!— అది ఇక ఎన్నడూ గుర్తుకు రాకూడదు.

సమయంకోసం ఎదురుచూస్తున్నాడు.

పది— పదకొండు— పన్నెండు— ఒకటి.

రాత్రి ఒంటిగంట.

ఆ కుర్రోడు లేచాడు.

ఉక్రోషంగా ప్రభాకర్‌కూడా స్ప్రింగ్ కుర్చీలోంచి లేచాడు.

ఎర్రబడ్డ కళ్లు ఎలక్ట్రిక్ దీపాన్నీ, ఆ కుర్రోడ్నీ మార్చి మార్చి చూసాయి. అతనిలో అహం అధికారం చేస్తోంది. తన దీపం వెలగాలి. తన బతుకు హాయిగా వుండాలి. తక్కినవన్నీ ఆరిపోవాలి. నాశనం కావాలి.

గురిచూసాడు. పైన దీపం. కింద కుర్రోడు. బారెల్ కిందికీ పైకీ ఊగుతోంది

ఒకే ఒక్క గుండు.

గట్టిగా ఊపిరి పీల్చుకుని గురి చూసి ట్రిగ్గర్ నొక్కాడు.

ఆ స్తంభంచుట్టూ చీకటి కమ్మింది.

## "గుల్ పాపట్‌లు"

కావలసిన వస్తువులు : గోధుమలు — అరకిలో. ఎండు కొబ్బరికాయ — ఒకటి, బెల్లం— ఒక కిలో, యాలకులు— 15, నెయ్యి— పావుకిలో.

తయారు చేయుట: మొదట గోధుమలు శుభ్రంచేసి పేలాలుగా వేయించాలి, వేగిన తరువాత, ఆ పేలాలను తిరగలిలో వేసి విసరాలి. మరీ పిండిగాను, మరీ మొరుంగానూ కాకుండా విసరాలి. ఈ పిండిలో కొంచెం నీళ్లు చిలకరించి నాననివ్వాలి. నీళ్లు ఎక్కువగా పోయకూడదు. చేతితో కలిపితే పిండి పిండిగా విడిపోయేట్టు ఉండాలి.

తరువాత, తెల్లబెల్లం అయితే బావుంటుంది. ఈ బెల్లాన్ని మెత్తగా పొడి చెయ్యాలి. ఒక పాత్రలో బెలం, నీళ్ళూ, కలిపి పాకం పట్టాలి. తీగపాకం రావాలి. పాకం వచ్చేలోపల ఎండుకొబ్బరి కోరుకుని, యాలకులు పొడి చేసుకుని ఉంచుకోవాలి.

బెల్లం పాకంరాగానే, గోధుమపిండిని వేసి బాగా కలుపుతూండాలి. అందులోనే కొబ్బరి, నెయ్యి, యాలకులపొడి కూడా వేసి, బాగా కలుపుతూండాలి. ముద్దగా అయినాక, క్రిందకు దింపి, చల్లారకుండానే, పళ్ళానికి నెయ్యిరాసి, అందులో ఈ ముద్దను వేసి, బిళ్లలు బిళ్లలుగా కోసుకోవాలి. యివి చాలా కాలం, సుమారు నెలా రెండు నెలల దాకా చెక్కుచెదరకుండా కరకరలాడుతూ చక్కగా నిలవుంటాయి ఈ "గుల్ పాపట్‌లు."

— జి. రామలక్ష్మి